ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 59 ]
Total No. of Questions : 59 ]

**C**

**CCE PR**
**NSR & NSPR**

Question Paper Serial No. **100**

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**
**Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
# Subject : First Language — TELUGU

**( ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್. )**

**( Private Repeater / NSR & NSPR )**

ದಿನಾಂಕ : 28. 06. 2022 ] [ Date : 28. 06. 2022
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 59 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here

**I.** కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : **10 × 1 = 10**

1. అమలానురక్తి — ఇది ఈ సంధియగును

   (ఎ) సవర్ణదీర్ఘ సంధి

   (బి) గుణ సంధి

   (సి) యణాదేశ సంధి

   (డి) వృద్ధి సంధి

2. నాలుగు మాసాలు — ఇది ఈ సమాసమగును

   (ఎ) ద్వంద్వ సమాసం

   (బి) ద్విగు సమాసం

   (సి) తత్పురుష సమాసం

   (డి) కర్మధారయ సమాసం

3. రాముడు, లక్ష్మణుడు, భరతుడు, దుర్యోధనుడు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

   (ఎ) రాముడు

   (బి) భరతుడు

   (సి) దుర్యోధనుడు

   (డి) లక్ష్మణుడు

4. చంపకమాల వృత్తములో ఈ గణములు వచ్చును

(ఎ) భ, ర, న, భ, భ, ర, వ

(బి) న, జ, భ, జ, జ, జ, ర

(సి) మ, స, జ, స, త, త, గ

(డి) స, భ, ర, న, మ, య, వ

5. కొరకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) చతుర్థీ

(బి) షష్ఠీ

(సి) పంచమీ

(డి) సప్తమీ

6. అవనీతనూజ — వ్యుత్పత్యర్థాన్నిచ్చు పదము

(ఎ) గంగపుత్రిక

(బి) వాయుపుత్రిక

(సి) భూమిపుత్రిక

(డి) అగ్నిపుత్రిక

7. 'పావని' — ఇది ఈ గణమగును

(ఎ) న గణం

(బి) భ గణం

(సి) ర గణం

(డి) త గణం

8. ఒకే హల్లు పలు మార్లు ఆ వృత్తి అయ్యే అలంకారం

(ఎ) లాటానుప్రాస

(బి) ఛేకానుప్రాస

(సి) వృత్త్యనుప్రాస

(డి) అంత్యానుప్రాస

9. సరస్వతి, భారతి — పదాలకు పర్యాయపదం

(ఎ) యమున

(బి) పార్వతి

(సి) వాగ్దేవి

(డి) లక్ష్మి

10. రామాయణంలోని భాగాలను ఇలా పిలుస్తారు

(ఎ) కాండలు

(బి) సర్గలు

(సి) పర్వాలు

(డి) స్కంధాలు

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి : 5 × 1 = 5**

11. గ, జ, డ, ద, బ లు : సరళాలు :: ఇ, టి, తి లు : ......................... .

12. పురస్కారం × తిరస్కారం :: గౌరవం × : ......................... .

13. కవిత : కైత :: ఆజ్ఞ : ......................... .

14. పర్వతం = అద్రి :: ఉదధి = : ......................... .

15. పనిని తెలుపునది : క్రియ :: పేర్లను తెలుపునది : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 8 × 1 = 8**

16. కల్పన తల్లిదండ్రులెవరు ?

17. ఆంగ్లంలో సామెతను ఏమంటారు ?

18. ఈ ప్రపంచంలో నిస్వార్థ జీవులెవరు ?

19. ధృతరాష్ట్రుని తమ్ముడెవరు ?

20. పాండ్యునికి సాయంగా వెళ్ళిందెవరు ?

21. దూడపాలు త్రాగేదాకా ఆవు ఎలా ఉంది ?

22. 'వాణీనా రాణీ' అని సగర్వంగా చెప్పుకొన్న కవి ఎవరు ?

23. వాతావరణానికి సంబంధించిన సామెతను తెల్పండి.

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 15 × 2 = 30**

24. మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏదేశం తరపున రోదసీ యాత్ర చేశాడు ?

25. రైతు ఏరువాక పున్నమిని ఎలా ఆచరిస్తాడు ?

26. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

27. కంబార ఏయే ఊళ్ళల్లో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

28. 'అక్కడి నిర్వాహకులే కంటతడిపెట్టారట' ఎందుకు ?

29. రాయల ఆస్థానము పేరు ఏమి ? పెద్దన బిరుదము రాయుము.

30. రైతుకు అన్నదాత అనే పేరు ఎలా తగి ఉంది ?

31. లంక ఎక్కడ, ఎలా కూలింది ?

32. వజ్రనాభుడు ఎవరి వల్ల వరాలు పొందాడు ? ఇతని దౌష్ట్యాలను ఇంద్రుడు ఎవరితో మొరపెట్టుకొన్నాడు ?

33. ధన ధాన్య పుత్ర బాంధవ జనలాభంబులు దేనితో సరికావు ?

34. పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

35. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?

36. సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?

37. తల్లిమాటలు విని దూడ ఎలా బాధపడింది ?

38. కణ్వుడు ఎలాంటి తపస్వి ? అతడు ఏ పాశాన్ని తెంచుకోలేకపోయాడు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 4 × 3 = 12**

39. శ్రీదేవులపల్లి రామానుజరావు

40. ఎఱ్ఱాప్రెగ్గడ

41. అనంతామాత్యుడు

42. డా॥ ఆర్వీయస్ సుందరం

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

43. ఏదనుబాసిపోవు తెఱగెద్దియుగానడువీడు నెమ్మదిం

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3**

44. కృష్ణుడు రాముని వలె సుందరమైనవాడు.

**VIII. కింది సామెతలలో రెండింటిని వివరించండి : 2 × 3 = 6**

45. భక్తి కలుగుకూడు పట్టెడైనను చాలు.

*లేదా*

చల్లకోసము వచ్చి ముంతదాచగనేలా ?

46. పేదవాని కోపం పెదవికి చేటు.

*లేదా*

కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

47. పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.

48. కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.

49. ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.

50. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

51. ఇంకేటి బ్రతుకుపోనాకు.

52. మాటలాడ పనికలిగి వచ్చితిని.

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

53. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు

విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు

పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు

మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

54. భూషలుగావు మర్త్యులకు ....................................

...................................................................

...................................................................

...................................... నశియించునన్నియున్.

*లేదా*

ఆకాశంబును భూమియున్ ..................................

..................................................................

..................................................................

.................................. యనంతా భక్తచింతామణీ!

**XII.** కింది ప్రశ్నలలో ఏనేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

55. భీమున్ని సంహరించడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి.

*లేదా*

నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.

56. శకుంతలను అత్తవారింటికి పంపునపుడు కణ్వుడు ఎలా బాధ పడ్డాడు ?

*లేదా*

ఆశ్రమాన్ని వదలి వెళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధ పడ్డది ?

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

57. సి.పి. బ్రౌనును ఒక వ్యక్తిగాగాక పెద్ద సాహిత్య సంస్థగా భావించడం అవసరం. యుగ సంధ్యలో నిలిచిన ఈ వ్యక్తి అనేకానేక తాళపత్ర లిఖిత పత్రాలను సేకరించి, అవి ఎక్కడున్నా సరే, ఎంత ధనవ్యయమైనాసరే లెక్కపెట్టకుండా తన ఉద్యోగుల ద్వారా సంపాదించాడు. కొందరు పండితులను సమీకరించి, వారికి జీత భత్యాలిచ్చి శుద్ధపత్రాలను వ్రాయించి,

కొన్నింటికి అర్థతాత్పర్యాలు వ్రాయించాడు. విశ్వదాభిరామ వినురవేమ పద్యం తెలియనివారుండరు. అయితే ఈ పద్యాలను వెలుగులోకి తెచ్చి తెలుగువాళ్ళకు పరిచయం చేసినది విదేశీయుడైన బ్రౌను పండితుడే అనుట నిశ్చయము. బ్రౌన్ పేరు వినగానే గుర్తుకు వచ్చేది బ్రౌను నిఘంటువు. ఇది 1832 లోప్రారంభించబడి 1853 లో పూర్తయినది. ఏనుగుల వీరాస్వామిగారు బ్రౌనుకు ఈ విషయంలో ఎంతో సాయం చేశాడు. వీరాస్వామి రచించిన కాశీయాత్ర గురించిన పుస్తకం చారిత్రక దృష్ట్యా చాలా విలువైనది.

ప్రశ్నలు :

అ) ఏనుగుల వీరాస్వామిగారు రచించిన పుస్తకం ఏది ?

ఆ) వేమన గ్రంథాలను వెలికితీసిన సి.పి. బ్రౌన్ కృషిని వివరించండి.

**XIV. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** **1 × 5 = 5**

58. మీ పాఠశాలలో జరుపుకొన్న గాంధీ జయంతి ఉత్సవాన్ని గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

***లేదా***

విద్యుత్‌కొరతను నివారించమని కోరుతూ విద్యుత్‌శాఖాధికారికి లేఖ రాయండి.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

59. విద్యార్థుల – క్రమశిక్షణ

*లేదా*

ఆధునిక యుగంలో కంప్యూటర్ పాత్ర.